## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181,
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | గురువారం 18 జులై 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## అశ్రునివాళి...




**(మన వార్త ప్రతినిధి మురళి )**
మీరు మాపై చూపిన ప్రేమ ఆప్యాయతలు మా భవిష్యత్తుపై నిర్వహించిన మీ కృషి మా మనసులో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా భవితకు బంగారు బాటలు వేసి అనంత లోకాలకు వెళ్లిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తు... ఇట్లు: కుటుంబ సభ్యులు కుమారులు కోడళ్ళు భూమా గౌడ్ వరలక్ష్మి,గురుమూర్తి గౌడ్ అమృత,మనుమళ్ల మనమరాలు అశోక్,లతా,నర్సింలు, కీర్తన,నర్సింలు,లాస్య,ఆంజనేయులు,సంధ్య,ఆనంద్,రమ్య...

# కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా
## పేద రైతుల భూముల కబ్జా



**– మాజీ మంత్రి హరీష్ రావు**

**సిద్దిపేట జిల్లా జూలై 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్క పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యంతో భూమి కోల్పోయిన కిష్టయ్య అనే రైతు ఆత్మహత్యాయత్నం చేశారు. ప్రాణాపాయ స్థితిలో గజ్వేల్ ఆర్.వి.ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనను, ఆయన కుటుంబాన్ని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి రైతు కిష్టయ్య ను మరియు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజలను, రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా పేద రైతుల భూముల మీద దాడులు చేస్తున్నారని, రైతుల పై విపరీతమైన అక్రమాలు, దౌర్జన్యాలు రాష్ట్రవ్యాప్తంగా పెరిగిపోతున్నాయని, ఇలాంటి ఒక సంఘటనే సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్కపల్లి గ్రామంలో కూడా జరిగిందన్నారు. బండి కిష్టయ్య అనే పేద రైతు తన భూమి హద్దులు చూపించాలని సర్వే కోసం అప్లై చేస్తే, అక్కడికి వచ్చిన డిఐ ముందు సర్వే చేసి సరిహద్దులు పెట్టారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు అందరి ముందే అధికారికి ఫోన్ చేసి వారిపై ఒత్తిడి తెచ్చి రెండోసారి సర్వే చేయించి, రెండోసారి సర్వే చేస్తే హద్దులన్నీ మార్చేసి ఆ రైతు పొలానికి దారి లేకుండా చేసి రైతును తీవ్ర ఇబ్బందులు పెట్టారని, రైతు నుంచి 20 లక్షల రూపాయలు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారన్నారు. పోలీస్ స్టేషన్ లో రైతు పై కేసు పెట్టి వేధించి భయభ్రాంతులకు గురి చేస్తే ఆందోళన గురైన కిష్టయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు అని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రైతు కుటుంబం తో మాట్లాడినప్పుడు వారిని 20 లక్షల రూపాయలు అడిగారని చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పెద్దల అండదండలు మాకు ఉన్నాయని, మీరు ఎక్కడికి వెళ్లినా మీకు న్యాయం జరగదు అని చెప్పారన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యం, విపరీత చర్యల వల్ల అధికారులపై ఒత్తిడి తెచ్చి రైతు భూమి హద్దులు మార్చడం వల్ల కిష్టయ్య ఆత్మహత్యా యత్నం చేశారన్నారు. జిల్లా కలెక్టర్ తో కూడా మాట్లాడటం జరిగిందన్నారు. అడిషనల్ కలెక్టర్ స్థాయిలో విచారణ జరిపించాలని హద్దులు మార్చిన డిఐ పై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారులపై ఒత్తిడి తెచ్చిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ముందు సర్వే చేసిన విధంగానే భూమికి హద్దులు పెట్టి కిష్టయ్య భూమిని తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి, డీజీపీ ఈ సంఘటన పై దృష్టి పెట్టాలని, ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో జరగకుండా చూడాలని, కిష్టయ్య కు నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా ఆపాలన్నారు.

# డ్రగ్స్ అమ్మాలంటే భయపడాలి..




**– సీఎం రేవంత్ రెడ్డి**

**మన వార్త** తెలంగాణలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం నేరస్తులకూ ఉపయోగపడుతోందని, ఫలితంగా సైబర్ క్రైం నేరాల సంఖ్య మితిమీరిపోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ దిశగా నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీస్ అంటే నేరగాళ్ల వెన్నులో వణుకు పుట్టేలా చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ విక్రయదారులు తెలంగాణాలో అడుగు పెట్టాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకునే భయం కలిగించాలన్నారు. ఈ క్రమంలో ఫిజికల్ పోలీసింగ్ అవశ్యమని, నిరంతర గస్తీతో పాటు సాంకేతిక వ్యవస్థను అందిపుచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. నేరాల నియంత్రణకు ఎన్ని కోణాల్లో అవకాశాలున్నా.. వాటిని ఉపయోగించుకోవాలని, అందుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనకాడబోదని స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి శాంతిభద్రతల అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సుధీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పోలీసు యంత్రాంగమంతా నేరాల నియంత్రణకు నడుం బిగించాలన్నారు. బాదితులతో మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్.. నేరస్తుల పట్ల మరింత కఠిన వైఖరి అవసరం.. అని స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేదని పోలీసు ఉన్నతాధికారులు, ఎస్పీలతో సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడొద్దని పోలీసు అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులతోనే కానీ నేరస్తులతో కాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. పబ్బులు విషయంలో టైమింగ్ పెట్టొచ్చని, ఆంక్షల పేరుతో రాత్రి వేళల్లో స్ట్రీట్ ఫుడ్ పెట్టుకునే వారిని ఇబ్బంది పెట్టవద్దని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లకు ముఖ్యమంత్రి సూచించారు. ఐటీ రంగంలో వారు రాత్రి వేళల్లో పని చేయాల్సి ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## కొనసాగుతున్న అల్పపీడనం..



మధ్యప్రదేశ్, మధ్యప్రదేశ్ మీదుగుగా ఆకాశంలో అల్పపీడనం కొనసాగుతుంది. దీని ప్రభావంతో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా..రానున్న రెండు రోజుల పాటు కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అలాగే మరో రెండు రోజుల్లో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. అలాగే వర్షాలతో పాటు పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉంది. దీంతో అప్రమత్తమైన అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే టోల్‌ఫ్రీ నెంబర్లు-1070, 112, 1800 425 0101 ఏర్పాటు చేసినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. ఎక్కడైనా భారీ వర్షాల కారణంగా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే.. పైన తెలిపిన టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు తెలిపారు.

# పడిపోతేరు పైలం...

-పొంచి ఉన్న ప్రమాదం,పట్టణంలో ఇదీ పరిస్థితి...
-భయపడుతున్న ప్రయాణికులు,చర్యలు పట్టని అధికారులు.
-నొర్లు తెరచిన నాళాలు...


ఆర్ ఓ బీ వంతెన సమీపంలో



రైల్వే పాత గేటు నుంచి బస్టాండ్ కు వెళ్ళే దారిలో


కొరపల్లి రోడ్


బిడ్డి జంక్షన్

**జమ్మికుంట, జూలై 17( మన వార్త ప్రతినిధి):** వర్షాకాలంలో మరొముప్పు పట్టణ వాసులను కలవరపెడుతోంది. అసంపూర్తి డ్రైనేజీలు, శిథిలావస్థకు చేరిన డ్రైనేజీలు, దారి మూల మలుపులో డ్రైనేజీలు మృత్యువు కోసం నోర్లు తెరుచుకొని కాచుకు కూర్చున్నాయి. పట్టణంలోని ఆర్ ఓ బీ వంతెన ప్రారంభం సమీపంలో వున్న పెట్రోల్ బంక్ వద్ద మురికి కాలువ నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడంతో శిథిలావస్థకు చేరింది. వరద నీటితో పెద్ద గొయ్యిగా తయారైంది. కొరపల్లి కి వెళ్ళే దారిలో మురికి కాలువ, బిడ్డి జంక్షన్ వద్ద మూల మలుపులో వున్న డ్రైనేజి ప్రమాదకరంగా తయారైంది. రైల్వే పాత గేటు వద్ద నుండి బస్టాండ్ వెళ్లే దారిలో మురికి కాలువ పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వాహనాలు అదుపుతప్పితే అంతే సంగతులు. అదేవిదంగా అంతర్గత రోడ్ల పై మ్యాన్ హెూల్స్ ప్రజలను కలవర పెడుతున్నాయి. అతిపెద్ద వ్యాపార కేంద్రంగా పేరున్న జమ్మికుంట చుట్టుప్రక్కల గ్రామాలకు ఆయువు పట్టు. ప్రక్కన వుండే మండలాల ప్రజలు, విద్య ,వ్యాపారం,ఉద్యోగం,వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వస్తూ వెళ్తుంటారు. నిత్యం వందలాది వాహనాలు,వేలాది మంది సంచరించే పట్టణంలో ఇలాంటి ప్రమాద ఘంటికలు నెలకొని ఉన్నాయి. చర్యలు తీసుకోవాలసిన అధికారులు పట్టించుకోకపోవడం,మున్సిపల్ అధికారులు దృష్టి సారించకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. అటునుంచి వెళ్లాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బొప్పాయి ఆకులతో గుండె ఫిట్‌గా ఉంచుకోవచ్చు



ప్రస్తుతం ఉన్న రోజుల్లో సామాన్యులు ఏదైనా చిన్న అనారోగ్యం తో ఆసుపత్రి కి వెళితే వేలకు వేల రూపాయలు బిల్లు చెల్లించాల్సి వస్తుంది. ఎవరైనా తీవ్ర అనారోగ్యం తో ఆసుపత్రి కి వెళితే చాలు అక్కడ నుంచి బ్రతికి బయట పడాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కొన్ని కొన్ని సార్లు అప్పులు చేసి కూడా చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి,ఆహారపు అలవాట్ల కారణంగా మనిషి కొత్త కొత్త అనారోగ్య సమస్యలను ఎదురుకోవలసి వస్తుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకు చికిత్స కూడా ఉండటం లేదు. ఈ క్రమం లోనే చాలా మంది జనాలు ఆయుర్వేదం,పురాతన వైద్యం చిట్కాలను పాటిస్తున్నారు. మనిషి శరీరం లో ప్రధానమైన అవయవాలలో గుండె,కాలేయం,కిడ్నీ ఉన్నాయి. ఒక మొక్క ఈ మూడు అవయవాలను 70 ఏళ్ళ పాటు ఆరోగ్యంగా ఫిట్ గా ఉంచుతుంది అని చాలా మందికి తెలియదు. ఈ అవయవాలకు ఆ మొక్క సంజీవిని లాగ పని చేస్తుంది అని చెప్పచ్చు. ఇంతకీ ఆ మొక్క ఏంటో%ౕా%దాని వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆ మొక్క బొప్పాయి. బొప్పాయిలో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బొప్పాయి పండు అంటే చాలా మందికి ఇష్టం. బొప్పాయి పండు జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. అలాగే కడుపు సంబంధిత సమస్యలను తొలగిస్తుంది. బొప్పాయి పండులో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండడం వలన అది మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. అయితే బొప్పాయి పండు మాత్రమే కాకుండా బొప్పాయి ఆకులతో కూడా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అని నిపుణులు చెప్తున్నారు. బొప్పాయి ఆకులో యాంటీ ట్యూమర్ గుణాలు ఉన్నాయి. అవి కాన్సర్ ను నివారించటంలో చాలా సహాయపడతాయి.

# గల్ఫ్ నుండి స్వస్థలానికి చేరుకున్న శివ...

**–సమస్యపై స్పందించిన మంత్రి లోకేష్**

అన్నమయ్య జిల్లా చింతపర్తికి చెందిన శివ పొట్టకూటి కోసం గల్ఫ్ వెళ్లి అక్కడ పడుతున్న ఇబ్బందుల తాలూకూ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేయగా, వైరల్ అయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ వెనువెంటనే స్పందించి ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ విభాగాన్ని అప్రమత్తం చేసి, తక్షణమే శివను ఇండియాకు రప్పించే ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. శివ చేసిన వీడియోలో తాను ఎక్కడనుంచి మాట్లాడుతున్నది చెప్పకపోవడంతో అతడి అడ్రస్‌ను గుర్తించేందుకు ఎన్ఆర్ఐ టిడిపి విభాగం కొంత కష్టపడాల్సి వచ్చింది. లోకేష్ ఆదేశాలతో రెండురోజులపాటు గాలించిన గల్ఫ్ టిడిపి విభాగం నాయకులు... ఎట్టకేలకు శివ అడ్రస్‌ను గుర్తించి అతడు తిరిగి స్వస్థలానికి చేరడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం కువైట్ నుంచి స్వస్థలమైన చింతపర్తికి చేరుకున్న శివ మీడియాతో మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ చొరవతో తాను బతికి బయటపడ్డానని, తాను స్వగ్రామానికి రావడానికి మంత్రి లోకేష్ చేసిన మరువలేనని కన్నీళ్ల పర్యంతమయ్యారు. శివ స్వస్థలానికి చేరడానికి సహకరించిన లోకేష్ కు ఆయన కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ... మంత్రి లోకేష్‌కు తాము జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.



## వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**వేములవాడ, జూలై 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో చెక్కపల్లి చౌరస్తా వద్ద నూతనంగా వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం ప్రారంభోత్సవనికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జండా ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో కలెక్టర్



**వేములవాడ, జూలై 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు 23, 779 రైతుల కు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఈ క్రింది రైతు వేదికల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని పేర్కొన్నారు. వేములవాడ మండలం మారపాక, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, కోనరావుపేట మండలం నిజామాబాద్, వేములవాడ అర్బన్ మండలం హన్మాజీపేట, తంగళ్ళపల్లి మండలం తాడూరు, ముస్తాబాద్ మండలం బదనకల్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, ఇల్లంతకుంట, వీర్నపల్లి, రుద్రంగి రైతు వేదికల్లో కార్యక్రమాన్ని చేపట్టనున్నామని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతు వేదికలు, గ్రామపంచాయతీ భవనాల వద్ద రైతుల రుణ మాఫీ వివరాల జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు. రుణమాఫీ పొందే రైతులు వారి గ్రామాల్లోని ఆయా ప్రదేశాల వద్ద జాబితా సరిచూసుకోవాలని కోరారు. రైతు వేదికల వద్ద కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు రుణమాఫీ పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు సందేశం ఇవ్వనున్నారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. రైతు వేదికల వద్ద నిర్వహించనున్న కార్యక్రమాలకు రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఇక్కడ మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ గా నాయుడు సత్యం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 17( మన వార్త ప్రతినిధి )** హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ లో హస్తకళ భవన్ నందు తెలంగాణ రాష్ట్ర చేనేత అష్టకళా కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నాయుడు సత్యం ను గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణరావు.

## షర్బత్ పంపిణీ చేసిన ముస్లిం సోదరులు..



**వేములవాడ, జూలై 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో మొహర్రం సందర్భంగా బుధవారం ఫ్రూట్స్ అసోసియేషన్ సభ్యులు ప్రజలకు ఉచితంగా షర్బతును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాజిద్ అహ్మద్ మాట్లాడుతూ.మొహర్రం పర్వదినం త్యాగానికి చిహ్నమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, ఆయాజ్, నవ్మాన్, అమన్, రహీల్, అమీర్, హార్షత్, నయీం, ముస్లిం సోదరులు ఉన్నారు.

## మనసెలా వచ్చింది మహిపాల్?



**-కార్యకర్తల్లారా ధైర్యం కోల్పోవద్దు.**
**-మాజీ మంత్రి హరీష్ రావు.**

**పటాన్ చెరువు, జులై 17(మన వార్త ప్రతినిధి):** ఎమ్మెల్యేలు ఉన్నా వెళ్లిపోయినా బీఆర్ఎస్ కు ఒరిగేదేం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం ఆయన 111 డివిజన్ భారతీ నగర్ కార్పొరేటర్ నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మూడుసార్లు బీఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి గెలిపించుకుంటే కాంగ్రెసులోకి వెళ్లడానికి ఎలా మనసు వచ్చిందన్నారు. పటాన్ చెరులో ఎమ్మెల్యే గూడెం పోయిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గుండె ధైర్యం కోల్పోకుండా ఉండాలన్నారు. వైఎస్ హయాంలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కున్నారని, అప్పుడంతా బీఆర్ఎస్ పని అయి పోయిందన్నారని, కానీ బీఆర్ఎస్ ఎదురులేని శక్తిగా ఎదిగిందన్నారు. తాము కేవలం పార్టీ కార్యకర్తలను, తెలంగాణ ప్రజలను నమ్ముకున్నామన్నారు. పార్టీని వదిలి కాంగ్రెసులో చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ఫిరాయింపుల విషయంలో ఇప్పటికే స్పీకర్ను కలిసి ఫిర్యాదు చేశామన్నారు. త్వరలో సుప్రీంకోర్టుకు వెళ్లి రాజ్యాంగబద్ధం గా వారిపై అనర్హత వేటు వేయిస్తామన్నారు.

## సపరేట్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి



**- ఏఈ కి వినతి పత్రం అందజేసిన కాలనీ వాసులు**

**హానన్ వర్తి ,జులై 17(మన వార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్ )** చింతగట్టు టౌన్ ఎస్ ఎస్ పరిధిలో గల భీమారం ఎస్సీ కాలనీలో వోల్టేజ్ కారణంగా సెపరేట్ ట్రాన్స్ ఫార్మర్ లేనందున విధ్యుత్ సప్లై కి ఇబ్బంది కరంగా ఉందని, ఎస్సీ కాలనీ వాసులు యువకులు, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీ కి సపరేట్ ట్రాన్స్ ఫార్మర్ కావాలని లో ఓల్టేజ్ కారణంగా కాలనీలల్లో ని ఇళ్లల్లో ఫ్రిడ్జ్ లు, టీవీలు, ఫ్యాన్ లు కాలిపోతున్నాయని అలాగే కరెంట్ లేకపోవడం తో చదువు కునే పిల్లలకు విబ్బంది కరంగా ఉందని అన్నారు. అలాగే త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలని విధ్యుత్ అధికారులు చొరవ తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని సంబంధిత ఏఈ ప్రదీప్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుల పెద్దలు సంఘాల నాయకులు ప్రేమ్ కుమార్, సంఘాల కోటేశ్వర్ పెండ్యాల వీనస్ రాజ్ సంగల పరమేష్ సంఘాల దయాకర్ సంఘాల రవి సంఘాల కిషన్ మీసాల విజయ్ ఇల్లందుల సామిల్ చెరుకూరి నోయల్ సంఘాల క్రాంతి సంఘాల చిన్న గన్నారపు పులి రాజు ఇల్లందుల శోభన్ బాబు ఆరెల్లి ప్రవీణ్ సంగాల శ్రీనివాస్ సంఘాల శాంతి సంఘాల శంకర్ అబ్రహం బొక్క పవన్ వీర మొగిలి సంఘాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సహారా ఇండియా కంపని డబ్బులు కేంద్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి




**వేములవాడ జులై 17 ( మన వార్తా ప్రతినిధి )** దేశంలో 12 కోట్ల మంది పెద్ద, మద్య తరగతి ప్రజలు సహారా ఇండియా కంపని సంస్థలో పొదుపు చేసుకున్న 86 వేల కోట్ల డబ్బుల్ని తిరిగి చెల్లించకుండా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, కనుక కేంద్ర ప్రభుత్వం సహారా బాధితులకు వెంటనే డబ్బులు చెల్లించి ఆదుకోవాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. సిరికొండ మండల కేంద్రంలో జూలై 17 తేదీన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దాసు పాల్గొని మాట్లాడుతూ వివిధ అవసరాల కోసం, పొదుపు చేసుకున్న డబ్బును గంపెడు ఆశతో భవిష్యత్తులో పిల్లల చదువులకు పెళ్లిళ్లకు ఉపయోగపడుతుందని ఆశతో సహారా బ్యాంకుల్లో పొదుపు చేసుకుంటే కంపెనీతో కుమ్మక్కై కేంద్ర బిజెపి పార్టీ ప్రజల డబ్బుతో కోట్లాది ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన అన్నారు. పిల్లల చదువులకు, డబ్బులు రాక పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయి వేలమంది ఖాతాదారులు డబ్బులు రానందున ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ఖాతాదారులు ఖాతాదారుల డబ్బులు చెల్లించాలని 2023లో ఆదేశాలు జారీ చేసిన కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం ఆన్లైన్ ద్వారా చెల్లిస్తామని పోర్టల్ ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా ఈరోజు నాటికి 86 వేల కోట్ల కేవలం 500 కోట్లు మాత్రమే చెల్లించినారు 500 కోట్లకు సంవత్సరం నర కాలం పడుతుందంటే 86 వేల కోట్ల పైసలు చెల్లించడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందని ఆయన ప్రశ్నిస్తున్నారు. 12 కోట్ల మంది ఖాతాదారుల కుటుంబంతో పది లక్షల మంది ఏజెంట్ల జీవితాలతో చెలగాటమాడటం సరికాదని ఆయన అన్నారు .

## మంత్రి హోదాలో గడ్డం వివేక్ వెంకట స్వామి సేవలు ఆశిస్తున్న రాష్ట్ర ప్రజలుసిద్ధు రావణ్



**జహీరాబాద్, జులై 17(మన వార్త ప్రతినిధి):** పెద్దపల్లి మాజీ ఎంపీ, ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి కి రాష్ట్ర మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బహుజన హక్కుల ఉద్యమ కారులు సిద్దురావణ్ డిమాండ్ చేశారు. మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తి శేషులు గడ్డం వెంకట స్వామి (కాకా) కుటుంభం చేస్తున్న సామాజిక సేవలు రాష్ట్ర వ్యాప్త ప్రజలకు అందాలంటే, ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి కి రాష్ట్ర మంత్రి హోదా కల్పించాలని సిద్దురావణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని పత్రికా ముఖంగా కోరారు. జహీరాబాద్ నియోజకవర్గం ప్రజాసంఘాల నాయకులతో కలిసి సిద్దురావణ్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామిని కలిసి పూల భోకియా అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దురావణ్ మీడియాతో మాట్లాడుతూ గడ్డం వివేక్ కుటుంభం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవలు అందిస్తున్నారని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలు ఉచితంగా అందిస్తూ, మానవతా సమానత్వాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని విస్తరింప జేస్తున్నారని కొనియాడారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ప్రజలకు అవసరమైన తాగునీటి బోర్ లను సొంత ఖర్చులతో ఉచితంగా వేయిస్తున్నారని అన్నారు. సామాజిక సేవా దృక్పథం ఉన్న గడ్డం వివేక్ వెంకట స్వామి కి రాష్ట్ర మంత్రి పదవి ఇస్తే వారు చేసే సేవలు రాష్ట్ర వ్యాప్తంగా మెరుగుపడే అవకాశం ఉందని రావణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కో ఆపరేటివ్ సొసైటి ఛైర్మన్ రాంతీర్థ్ నర్సింలు, నవ బౌద్ధ సమాజ్ అధ్యక్షులు టి అశోక్ కుమార్, నాయకులు దశరథ్, ధనరాజ్, నర్సింలు, సంగమేష్, సురేశ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మరో నాలుగు నెలల్లో ఒడిశా నైనీ బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావాలి



**మంచిర్యాల్ జూలై 17 (మన వార్త ప్రతినిధి)** సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకు పై ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇటీవలనే ఆయన ఒడిశా రాష్ట్రంలో పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝితో చర్చించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలతో, స్థానిక ఎమ్మెల్యే శ్రీ అగస్తి బెహరాతో కలిసి సహకారాన్ని కోరారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తరఫున తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలని, స్థానికుల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. నైని బొగ్గు బ్లాక్ కు ఇప్పటికే అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో, సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783.27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింత పై ఒడిశా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందున ఆ రాష్ట్ర అటవీశాఖ తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆయన సింగరేణి సంస్థను ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక అధికారిగా నైనీ జనరల్ మేనేజర్ కు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. అలాగే ఏకైక నిర్వాసిత గ్రామ ప్రజలతో తాను, స్థానిక ఛెండిపడ ఎమ్మెల్యే అగస్తి బెహరా, స్థానిక ప్రజాప్రతినిధి ల తో చర్చించిన విధంగా స్థానికులకు పునరావాస పథకం, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలపై తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకరించిన విధంగా జరపడా నుంచి ఛెండిపడ వరకు గల ప్రస్తుత రోడ్డును విస్తరించడం, బలోపేతం చేయడం వంటి పనులు చేపట్టడంపై ఆ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సమన్వయం చేస్తూ త్వరితగతిని పూర్తి చేయడానికి చొరవ చూపాలని కోరారు. అలాగే హై టెన్షన్ విద్యుత్తు లైను ను వెంటనే నిర్మించే విధంగా ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ తో సంప్రదిస్తూ ముందుకు సాగాలని కోరారు. అలాగే పునరావాస, నష్టపరిహారం అంశాలపై చర్చించే ఆర్.పి.డి.ఏ.సి. మీటింగ్ ను అతి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

## తొలి ఏకాదశి సందర్భంగా బ్రాహ్మణ మహిళల పారాయణం



**వేములవాడ, జూలై 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):** పూర్వకాలం నుండి తొలి ఏకాదశికి వేములవాడ పట్టణ బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన మహిళలు పిల్లలు స్థానిక భీమేశ్వర ఆలయానికి వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఈసంవత్సరం కూడా తొలి ఏకాదశి రోజున వేములవాడ పట్టణ బ్రహ్మణ మహిళలు స్థానిక భీమేశ్వర ఆలయంలో భక్తితో పారాయణం, పిల్లలు, పెద్దలు ఆటా పాటలు నిర్వహించు కోవడం జరిగిందని ఆటా పాటల్లో గెలుపొందిన వారికి చిరు బహుమతులు కూడా అందజేసుకోవడం జరిగిందని మహిళలు తెలియజేశారు.ఆషాఢ మాసంలో వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. దీనినే శయనఏకాదశి అని కూడా అంటారు. బుధవారం నుండి శ్రీ మహావిష్ణువు క్షీరాబ్ది యందు శయనిస్తాడు. కాబట్టి దీనిని శయన ఏకాదశి అని అంటారు. నిజానికి ఒక రకంగా పరిశీలిస్తే, ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు పంచ భూతాలు, సూర్యచంద్రులు గ్రహాలు పరస్పర సంబంధాన్నీ, వాటి గమనాన్ని బట్టి సంకేతంగా చెప్పుకోవచ్చు. ఐతే మనకు ప్రత్యక్ష దైవమైన సూర్యుడు దక్షణం వైపుకు మరలినట్లు, బుధవారం నుంచి దక్షణాయన ప్రారంభాన్ని సూచిస్తుందని,చాతుర్మాస్య వ్రతం కూడా బుధవారం నుండి ప్రారంభ మౌతుందని. ఇదే బుధవారం నుండి గోపద్మ వ్రతమును ఆచరిస్తారని, ఈవ్రతాన్ని బుధవారం మొదలుకొని, కార్తీక మాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ది ద్వాదశి వరకు ఆచరించ వలెనని మన పురాణాలు చెబుతున్నాయని. మన పంచాంగం ప్రకారం నెలకు రెండు చొప్పున ఇరవై నాలుగు (24) ఏకాదశులు వస్తాయి కాబట్టి చాంద్ర మానం ప్రకారం మూడు సంవత్సరాల కొకసారి అధికమాసం వస్తుందని అలాంటప్పుడు ఇరవై ఆరు ఏకాదశులు వస్తాయని అన్నిటిలోకి ముఖ్యంగా తొలి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి ఎక్కువగా జరుపుకుంటామని, అలాగే ఈ తొలిఏకాదశికి సుదూర ప్రాంతాల్లో ఉంటున్న మహిళలు కూడా వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు భీమేశ్వర ఆలయంలో భక్తితో పాల్గొన్నారని వేములవాడ పట్టణ బ్రాహ్మణ మహిళలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 100 పైగా పట్టణ బ్రాహ్మణ మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో బాలుడి మృతి పట్ల సీఎం విచారం




**– చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించిన సీఎం**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 18, (మన వార్త)** హైదరాబాద్ లోని జవహర్ నగర్ లో వీధి కుక్కలు దాడి చేసి రెండేళ్ల బాలుడిని చంపేసిన ఘటనపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పునప్రారంభం అయిన పెట్రోల్ పంపు



**గంభీరావుపేట జూలై 17 మన వార్తా ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ పంపు కేడీసీసీబీ ఛైర్మన్ కొండూరు రవీందర్ రావు పున ప్రారంభించారు తొలి ఏకదాశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ స్టేషన్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ ఫ్యాక్స్ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతికంగా ఈ పంపు స్టేషన్లు ఉన్నాయని వాటిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని గతంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కేవలం ఒక పంపు స్టేషన్లలో డీజిల్ మాత్రమే వినియోగంలో ఉండేదని ఇప్పుడు పెట్రోల్ మరియు డీజిల్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో , కేడీసీసీ బ్యాంకు సిబ్బంది మరియు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో సివిల్ జడ్జి ప్రత్యేక పూజలు..



**-సన్మానించిన సేవాసమితి...**

**జమ్మికుంట, జూలై 17( మన వార్త ప్రతినిధి):** తొలి ఏకాదశి సందర్భంగా హుజురాబాద్ ఫస్ట్ క్లాస్ సివిల్ జడ్జ్ పద్మసాయిశ్రీ జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో (బొమ్మల గుడి)లో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గోత్రనామాలతో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి ని అన్నపూర్ణ సేవా సమితి వారు ఘనంగా సత్కరించారు.


## ముస్లిం సోదరుల ఘనంగా మొహరం పండుగ



**– మత సామరస్యానికి ప్రతిగా మొహరం ..**

**వేములవాడ, జూలై 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల, కోడన్నపేట, చెక్కపల్లి గ్రామాలలో బుధవారం రోజు మొహరం సందర్భంగా వార్డ్ లలో ఇంటింటికి పీరీలు తిరగడం జరిగింది. భక్తిశ్రద్ధలతో మహిళలు గ్రామాలలో ముస్లిం సోదరులు ఘనంగా మొహరం నిర్వహించారు,, ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, కర్బలా యుద్ధంలో మొహమ్మద్ ప్రవక్త మనుమడు ఇమామ్ హుస్సేన్, ఇమామ్ హసేన్ తో పాటు ఆయన అనుచరుల వీరమరణాన్ని గుర్తు చేసుకుంటూ జరుపుకునే పండుగ మొహర్రం అని, ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ఇస్లాంలో మొదటి మాసం మొహర్రం అని ప్రతి సంవత్సరం వారి స్మరిస్తూ మొహరం పండుగ జరుపుతామని, మొహర్రం రోజున గ్రామాల్లో పీర్లు ప్రతిష్ఠించి డప్పు చప్పులతో వీధి వీధినా ఊరేగిస్తారు, మొహర్రం పండుగను కుల మతాలకు అతీతంగా పండుగ జరుపుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎండి షేక్ అహ్మద్, సద్దాం, రియాజ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాక ఆవేదన వ్యక్తం



**-మన్నెం రాంరెడ్డి**

**గజ్వేల్ జులై 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కుకునూర్ పల్లి మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన మన్నెం రామ్ రెడ్డి కి గ్రామంలో 3.05 ఎకరాల వ్యవసాయ భూమి ఉండేది. ఈ భూమి పై 2016 లో స్థానిక బ్యాంకు నుంచి రూ.60000 వేల క్రాప్ లోను తీసుకున్నాడు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం మన్నెం రామ్ రెడ్డి కి చెందిన భూమిని తీసుకున్న ప్రభుత్వం రుణాన్ని మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. పరిహారం డ్రా చేసుకునే టైంలో నిర్వహితుల నుంచి క్రాప్ లో ఉన్నాడు రికవరీ చేయవద్దని బ్యాంకర్లను ఆదేశించడంతో లోన్ అలాగే ఉ ఒడిపోయింది. తర్వాత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పటికి మన్నెం రామ్ రెడ్డి లోన్ 60 వేల దారడంతో ఆయనకు రుణమాఫీ కాలేదు. బ్యాంకు రికార్డుల ప్రకారం మన్నెం రా%శీ% రెడ్డి లోన్ లక్ష పదివేలు చేరడంతో ఆయనకు ఇతర బ్యాంకులు సైతం లోన్ ఇవ్వడం లేదు. ఇది ఒక మన్నెం రాంరెడ్డి ఎదుర్కొంటున్న పరిస్థితి కాదు. మల్లన్న సాగర్ లో భూములు కోల్పోయి క్రాఫ్ లోన్లు పెండింగ్ లో ఉన్న 1000 మంది పైచిలుకు రైతులు ఇదే సమస్య ఎదుర్కొంటున్నారు

## ఘనంగా మొహరం పండుగ వేడుకలు



**సదాశివపేట జూలై 17 ( మన వార్త )** సదాశివపేటలో బుధవారం మొహరం పండుగ సందర్భంగా పిట్టలకేరి లోని మసీదు నుండి ప్రారంభమై కోహీర్ గౌనీ మరియు గాంధీ చౌక్ మీదుగా పీర్లను ఊరేగింపుగా నిర్వహించారు మొహరం పండుగ కులమతాలకతీతంగా హిందూ ముస్లిం అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సదాశివపేట పీర్లు తొగరపల్లి పీర్లు ప్రతి సంవత్సరం సదాశివపేటలో ఊరేగింపుగా నిర్వహిస్తామని ఈ జాతరలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పీర్ల ఆశీర్వాదం తీసుకొని మొక్కులు చెల్లించుకుంటారన్నారు.

## గీత కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..



**-రంజిత్ కుమార్ గౌడ్..**

**జమ్మికుంట, జూలై 17( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల నగేష్ గౌడ్ బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందిన కుటుంబాలకు ఇప్పటివరకు ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అంద లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిధులు మంజూరు చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవ చూపెట్టి గీత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కవచం కిట్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీత కార్మికులకు తక్షణమే అందించి,ప్రమాదాల బారిన పడకుండా గీత కార్మికులను కాపాడలని కోరారు.

## ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, హింసించినా తక్షణ చర్యలు




**– డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

**జహీరాబాద్, జులై 17(మన వార్త ప్రతినిధి):** భూ తగాదాలలో, కుటుంబ విషయాలలో తలదూర్చరాదని జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి రౌడీ షీటర్ లను హెచ్చరించారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పలువురు రౌడీ షీటర్లను డిఎస్పి బుధవారం రోజున కలిసి పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ఆదేశాల మేరకు నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని లేకపోతే వారిపై చర్యలు తీసుకుని పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారు మళ్లీ ఎలాంటి తగాదాలలో, తల దూర్చరాదని, మంచి ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి భయభ్రాంతులకు గురిచేసినా, హింసించినా తక్షణ చర్యలు తీసుకుని పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. రౌడీషీటర్ గా పేరొందిన పలువురి ఇంటికి వెళ్లి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. పోలీసులు వీరిపై నిరంతరం నిఘా పెడుతారని, ఏ చిన్న తప్పు చేసిన ఊరుకోమని, మారకపోతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారించారు. అబెదలి, సమీ, రఫి, ఖదీర్ లను పోలీసు అధికారులు కలిషి మంచి జీవన విధానాన్ని సూచించారు. ఈ సందర్భంలో జహీరాబాద్ సిఐ ఆర్ రవి, ఎస్సై కాశీనాథ్ లు ఉన్నారు.

## రైతు లక్ష్మే ప్రభుత్వ ధ్యేయం..



**-కర్షకుల కళ్ళలో హర్షం.**

**జమ్మికుంట, జూలై 17( మన వార్త ప్రతినిధి):**ఆరు గ్యారంటీ లో ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీకి సన్నద్ధమయ్యారని,హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతు వేదికలు సంబరాలకు ముస్తాబవుతున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు, రైతు వేదికలను ముస్తాబు చేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారు. ఇట్టి కార్యక్రమాన్ని టీవీ మానిటర్ ద్వారా రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించేలాగా వ్యవసాయ అధికారులు రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని,లక్ష రూపాయల రుణమాఫీ ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుంది. ఇట్టి కార్యక్రమము విజయవంత చేయుట కొరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేస్తున్నారు.రైతు ఉత్సవాల సంబరాల భాగంగా రైతులకు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేస్తారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతు వేదికల వచ్చిన రైతులతో రుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## కూడా ఛైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కమలాపూర్ జులై 17(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )** హనుమకొండలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ+NXGD, ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ని కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి మండలం లో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు మండలంలోని కూడా పరిధిలో ఉన్నటువంటి ఉప్పల్, దేశరాజు పల్లి, కానిపర్తి, శంభునిపల్లి కమలాపూర్, గూడూర్ ,నేరెళ్ల, మాదన్నపేట, గూనిపర్తి, అంబాల, శ్రీరాములపల్లి, గ్రామాలలో నూతనంగా గృహములు నిర్మించుకొనువారు ఇంతకుముందు గ్రామపంచాయతీలోనే పర్మిషన్ తీసుకునేవారు, గత ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధన ద్వారా గ్రామపంచాయతీలో కాకుండా టీఎస్ బి పాస్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని కుడ లోనే పర్మిషన్ తీసుకోవాలనే నిబంధనతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, దీనిపై అవగాహన లేక నిర్మాణదారులు సతమతమవుతున్నారని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించనైనది. చాలామంది నిర్మాణదారులు కఠిన నిబంధనలతో కూడుకున్న కుడా ద్వారా పర్మిషన్ పొందలేక పర్మిషన్ లేకుండానే గృహములు నిర్మించుకోవడం వలన ఇటు గ్రామ పంచాయతీలు వాటి ప్రాధాన్యతను కోల్పోయి నామమాత్రంగా మిగిలిపోవడమే కాకుండా నిర్మాణ పర్మిషన్ల ద్వారా వచ్చే ఆదాయం కూడా కోల్పోవుతున్నవి, పర్మిషన్ లేకుండా గృహ నిర్మాణం చేసిన నిర్మాణదారులు టైటిల్ కూడా కోల్పోతున్నారు. దీనిపై సులభమార్గం చేయాలనీ కూడా ఛైర్మన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ తవుటం రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విష్ణుదాసు వంశీదర్ రావు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాంపల్లి ప్రభాకర్ ప్రజపతి ఇజ్జిగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## డ్రాలో గెలుపొందిన మహిళలకు బహుమతులు



**వేములవాడ జూలై 17 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** టీజీఎస్ ఆర్టీసీ విసి ) ఎండి సజ్జనార్ ఆదేశానుసారంగా వేములవాడ – హైదరాబాద్ వెళ్లే డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళ ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టడం జరిగింది. ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా తీసి విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది ఈ రోజున వేములవాడ బస్టాండ్ యందు జూలై 1 నుంచి జూలై 15 వరకు మధ్యలో ప్రయాణించిన మహిళా ప్రయాణికుల నుంచి ముగ్గురిని లక్కీ డ్రా లో ఎంపిక చేయడం జరిగింది.మొదటి బహుమతి అఖిల సెల్ నెంబర్ 9492205451రెండవ బహుమతి అనంతుల లలిత ఫోన్ నెంబర్ 7659903339మూడో బహుమతి %ా%. సంధ్య 944133365 బోయిన్పల్లి వీరికి విశాల షాపింగ్ మాల్ వేములవాడ వారి సౌజన్యంతో ఆకర్షనీయమైన బహుమతులు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్థానిక డిపో మేనేజర్ చేరాల మురలీకృష్ణ, ట్రాఫిక్ ఇంచార్జ్ సత్యనారాయణ పిఆర్ఓ శ్రీనివాస్ సిబ్బంది మరియుప్రయాణికులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంబురాలు...



**– గ్రామీణ వైద్యులుగా గుర్తిస్తామన్న ప్రభుత్వం...**
**– హర్షం వ్యక్తం చేసిన ఆర్ఎంపీ పిఎంపి డాక్టర్లు...**
**– ముఖ్యమంత్రి మంత్రుల ఫోటోలకు పాలాభిషేకాలు...**

**హుస్నాబాద్, జులై17( మన వార్త ప్రతినిధి)** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, హుస్నాబాద్ ఎమ్మెల్యే రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ కు పాలాభిషేకం చేయడం జరిగింది.గ్రామీణ వైద్యులను గత పది సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యులను గుర్తించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తర్వాత తాను అనివార్య కారణాలవల్ల లేనందున అట్టి ప్రక్రియ ఆగిపోవడం జరిగినది అయినా తెలంగాణ వస్తే మన బతుకులు మారుతాయని తెలంగాణ ఉద్యమంలో కూడా గ్రామీణ వైద్యుల పాత్ర మరువలేనిది కానీ తెలంగాణ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ రోజు కూడా గ్రామీణ వైద్యులను గుర్తించిన పాపాన పోలేదు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వచ్చిన ఏడు నెలల్లో గ్రామీణ వైద్యులను గుర్తించి మాకు అంటూ ఎంతో కొంత పారితోషికం ఇస్తాను అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం చాలా సంతోషకరం దానికోసం బుధవారం హుస్నాబాద్ మండల కేంద్రంలో ఉన్న గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల అధ్యక్షులు గీకురు వెంకటేశ్వర్లు. గౌరవ అధ్యక్షులు సుదర్శన్ ,బంక చందు ,ముంతాజ్ , కన్నరం శీను. బింగి శ్రీనివాస్, పోతుగంటి బాలయ్య,కోడం ఆంజనేయులు, ప్రకాష్ ,కృష్ణ. పరశురాములు, రమేష్ ,శ్రీను. రఘురాముల ,ప్రభు, రమేష్, నూతిరాజేశం , సంపత్ , ఖాత శ్రీను తదితరులు పాల్గొన్నారు.